UNIVERSITY OF CAMBRIDGE INTERNATIONAL EXAMINATIONS
General Certificate of Education Advanced Level

---

**TELUGU** **9690/04**

Paper 4 Texts **October/November 2008**

**2 hours 30 minutes**

Additional Materials: Answer Booklet/Paper

*2762246515156*

---

**READ THESE INSTRUCTIONS FIRST**

If you have been given an Answer Booklet, follow the instructions on the front cover of the Booklet.
Write your Centre number, candidate number and name on all the work you hand in.
Write in dark blue or black pen.
Do not use staples, paper clips, highlighters, glue or correction fluid.

Answer any **three** questions, each on a different text. You must choose one from Section 1, one from Section 2 and one other.
Write your answers in **Telugu** on the separate answer paper provided.
Dictionaries are **not** permitted.
You may **not** take set texts into the examination.
You should write between 500 and 600 words for each answer.
You are advised to divide your time equally between your answers.

At the end of the examination, fasten all your work securely together.
All questions in this paper carry equal marks.

**ఈ సూచనలను ముందుగా చదవండి.**

మీకిచ్చిన ప్రత్యుత్తర పత్రంలోని ముఖపత్రం మీది సూచనలను పాటించండి.
నిర్దేశించినస్థలాల్లో మీ ప్రత్యుత్తరపత్రాలన్నిటిమీద మీపేరు, కేంద్రం సంఖ్య, అభ్యర్థి సంఖ్య రాసి నింపండి.
ముదురు నీలం లేదా నలుపురంగు సిరాకలాలనే వాడండి.
స్టేపిల్సు, పేపరు క్లిప్పులు, హైలైటర్లు, గ్లూ లేదా చెరుపుడు ద్రవాలు వాడకండి.

**మొదటి విభాగంలో** ఒక ప్రశ్నను, **రెండోవిభాగంలో** ఒక ప్రశ్నను, రెండువిభాగాలనుండి మరొక ప్రశ్నను, వేర్వేరుపాఠ్యాలకు చెందినవాటిని ఎన్నుకొని, మొత్తం **మూడు** ప్రశ్నలకు జవాబులు రాయండి.
విడిగా అందించిన ప్రత్యుత్తర పత్రంలో మీ జవాబులను **తెలుగు**లో రాయండి.
పదకోశాలకు అనుమతి **లేదు**.
పాఠ్యగ్రంథాలను పరీక్షగదిలోనికి తీసుకురాకూడదు.
మీరు రాసే ప్రతి జవాబు 500 పదాలకు తగ్గకుండా, 600 పదాలకు మించకుండా ఉండాలి.
ఇచ్చిన కాలవ్యవధిని అన్ని ప్రశ్నలకు సమంగా విభజించుకొని జవాబులు రాయండి.

పరీక్షకాగానే ప్రత్యుత్తర పత్రాలన్నిటినీ ఒకటిగా గుదికూర్చి కట్టండి.
ఈ ప్రశ్నాపత్రంలో ప్రశ్నలన్నిటికీ గుణములు సమానము.

---

This document consists of **5** printed pages and **3** blank pages.

(NH) T68775//1
© UCLES 2008

UNIVERSITY *of* CAMBRIDGE
International Examinations

**[Turn over**

## విభాగం 1

కింది ప్రశ్నలలో (అ) **లేదా** (ఆ) అనే వాటిలో ఏదో **ఒక ప్రశ్నకే** జవాబు రాయండి.

1 **పోతన,** శ్రీకృష్ణుని దుడుకుఁజేతలు

మ॥ కలయో వైష్ణవమాయయో యితర సంకల్పార్థమో సత్యమో
తలపన్నేరక యున్నదాననొ యశోదాదేవిగానో పర
స్థలమో బాలకుఁడెంత యీతని ముఖస్థంబై యజాండంబు ప్ర
జ్వలమై యుండుట కేమి హేతువొ మహాశ్చర్యంబు చింతింపఁగన్

ఆ॥ బాలమాత్రుఁడగు సలీలుని ముఖమందు
విశ్వమెల్ల నెట్లు వెలసి యుండు
బాలుభంగి నితఁడు భాసిల్లుఁగాని స
ర్వాత్ముఁ డాదివిష్ణుఁ ‹డగుట నిజము.

**(అ)** ప్రశ్న :

ఈ పాఠ్యంలో పోతనమహాకవి "బాలుభంగినితఁడు భాసిల్లుగాని-ఆదివిష్ణుఁడగుట నిజము" అని వర్ణించడంలోని ఔచిత్యాన్ని విమర్శించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న :

పోతనకవితలోని భక్తితత్వాన్ని వివరించండి [25]

2 **ధూర్జటి,** జీవునివేదన - శ్రీకాళహస్తీశ్వర శతకము

శా॥ రాజుల్మత్తులు, వారిసేవ నరకప్రాయంబు, వారిచ్చు నం
భోజాక్షీ చతురంతయాన తురగీ భూషాదు లాత్మవ్యథా
బీజంబుల్, తదపేక్షచాలు ౘబరితృప్తిం బొందితిన్ జ్ఞానల
క్ష్మీ జాగ్రత్పరిణామ మిమ్ము దయతో శ్రీకాళహస్తీశ్వరా!

**(అ)** ప్రశ్న :

ఈ పద్యంలోని తాత్పర్యాన్ని వివరించి, ధూర్జటి మహాకవి చిత్తవృత్తిని విశదీకరించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న :

శ్రీకృష్ణదేవరాయలవారి సభనలంకరించిన అష్టదిగ్గజ కవులలో ధూర్జటి మహాకవి ఒకడు.
పైపద్యాన్నిబట్టి అప్పటి వ్యవస్థను గురించి మీకేమి అర్థమవుతున్నదో వివరించండి. [25]

3 **రాయప్రోలు సుబ్బారావు,** ప్రబోధం

సీ॥ తనగీతి యఖిలజాతిని పాటకులనుగా
దిద్ది వర్ధిల్లిన తెనుగువాణి,
తనపోటులు విరోధితండంబులకు సహిం
పనివిగా మెరిసిన తెనుగుకత్తి,
తనయంగములు ప్రాంతజనుల కభిరుచివా
సననేర్పనలరిన తెనుగు రేఖ,
తనవేణికలు వసుంధరను సస్యశ్యామ
లనుచేయ జెలగిన తెనుగుభూమి,
అస్మదార్ద్ర మనోవీథి నావహింప
జ్ఞప్తి కెలయించుచున్నాడ; చావలేదు,
చావలేదు, ఆంధ్రుల మహోజ్జ్వల చరిత్ర
హృదయములు చీల్చి చదువుడో సదయులార !

**(అ)** ప్రశ్న :
పై పద్యభావాన్ని వివరించి, అందులో మీకు నచ్చిన ఒక పాదంలోని అంశాన్ని సోదాహరణంగా విశదీకరించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న :
ఆంధ్రుల మహోజ్జ్వల చరిత్రను రాయప్రోలువారు గానంచేయడంలోని ఔచిత్యాన్ని సమర్థించి వివరించండి. [25]

## విభాగం 2

4 **(అ) ప్రశ్న : బాలగంగాధరతిలక్,** పలితకేశం

తిలక్ రచించిన కథానికకు 'పలితకేశం' అని పేరుపెట్టడంలోని ఔచిత్యాన్ని వివరించండి.

**లేదా**

**(ఆ)** ప్రశ్న :

"పలితకేశం" కథలో ప్రసాదరావు పాత్రను చిత్రించండి. [25]

5 **(అ) ప్రశ్న : కొడవటిగంటి కుటుంబరావు,** చదువు

"వీధిబడికన్నా తల్లిబడిమిన్న" అనడంలోని ఔచిత్యాన్ని చదువునవల ఆధారంగా పరిశీలించండి.

**లేదా**

**(ఆ)** ప్రశ్న :

"కుటుంబజీవిత వైవిధ్యచిత్రణతో చదువునవల ముడిపడి ఉంది" - ఈ అంశాన్ని పరిశీలించండి. [25]

6 **(అ) ప్రశ్న : ఇందిరాపార్థసారథి,** కథ చెప్పిన నిజం

"నేను ఊహించుకున్న ఆదర్శప్రాయమైన తల్లి ఆనాడే కరువైపోయింది" - మీరు చదివిన నాటకంలో తల్లీకూతుళ్ల పాత్రలలోని తారతమ్యాన్ని పరిశీలించండి.

**లేదా**

**(ఆ)** ప్రశ్న :

మూర్తి, కామేశం పాత్రల తారతమ్యాన్ని పరిశీలించండి. [25]

**BLANK PAGE**

BLANK PAGE

**BLANK PAGE**

Permission to reproduce items where third-party owned material protected by copyright is included has been sought and cleared where possible. Every reasonable effort has been made by the publisher (UCLES) to trace copyright holders, but if any items requiring clearance have unwittingly been included, the publisher will be pleased to make amends at the earliest possible opportunity.

University of Cambridge International Examinations is part of the Cambridge Assessment Group. Cambridge Assessment is the brand name of University of Cambridge Local Examinations Syndicate (UCLES), which is itself a department of the University of Cambridge.